విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 28 - 12 - 2024

# విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట

- చంద్రబాబు పాలనలో బాదుడు గ్యారంటీ
- ప్రజలను ముంచడంలో ట్రిపుల్ పీహెచ్‌డీ చేసిన బాబు
- కరెంట్ చార్జీల పెంపుతో రూ.15 వేల కోట్ల భారం
- సంపద సృష్టి అంటే ప్రజలపై భారం వేయడమా?
- వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షుడు అనంత మండిపాటు
- విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్
- అనంత నగరంలో వైసీపీ శ్రేణులతో కలిసి ర్యాలీ
- ఎస్ఈ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేత
- మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి నివాళి అర్పించిన వైసీపీ నేతలు

అనంతపురము, డిసెంబర్ 27 (అనంతప్రభ)
అధికారం కోసం ప్రజలను నమ్మించడం.. సీఎం కుర్చీలో కూర్చోగానే మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మండిపడ్డారు. ప్రజలను దగా చేయడం..వంచించడం..నిట్టనిలువునా ముంచడంలో చంద్రబాబు ట్రిబుల్ పీహెచ్‌డీలు చేశారన్నారు. కరెంట్ చార్జీల బాదుడుపై శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ పోరుబాట నిర్వహించింది. నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి వద్ద నుంచి పవర్ ఆఫీస్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచను.. తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఆరు నెలల్లోనే ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారన్నారు. చంద్రబాబు పాలన.. చంద్రబాదుడు పాలనగా మారిందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, ఆదాయ మార్గాలు కూడా లేకపోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెంచిన కరెంట్ చార్జీలు



ప్రజలపై పెనుభారంగా మారుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన 'బాబు ష్యూరిటీ%-%భవిష్యత్ గ్యారంటీ' ఏమో గానీ ఇప్పుడు 'బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారని, దానర్థం పేదలపై రూ.15 వేల కోట్ల కరెంట్ చార్జీల భారం మోపడమా? అని ప్రశ్నించారు.

పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలి
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేసామని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ఏముందంటే.. " విద్యుత్ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఒక వైపు అధిక ధరలతో.. మరో వైపు ఆదాయాలు తగ్గిపోయి సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడాన్ని ఖండిస్తున్నాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీలు భారీగా పెంచడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేలాది రూపాయలు కరెంటు బిల్లులు కట్టలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని ట్రూ అప్ చార్జీలు ఎత్తివేస్తామని.. అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకుని అమ్ముకునేలా చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు గారు, కూటమి పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. కానీ, అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు భారీగా పెంచి పేదల నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు చార్జీలకు సంబంధించి ఇప్పటికే రూ.6 వేల కోట్ల బాదుడు మొదలైంది. మరో 9,412.50 కోట్ల భారం వచ్చే జనవరి నెల నుంచి వినియోగదారులపై మోపేందుకు సిద్ధవవుతున్నారు. మొత్తం రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడు అత్యంత దారుణం. అనంతపురం జిల్లాలో 6,95723 గృహ వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వాణిజ్య అవసరాల కనెక్షన్లు 82,553.. పరిశ్రమలకు సంబంధించి 5686 కనెక్షన్లు ఉన్నాయి. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సంబంధించి 91,581 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. పెరిగిన విద్యుత్ చార్జీల భారం ఆయా వర్గాలపై పడుతోంది. ఈ ఏడాది అక్టోబర్లో వచ్చిన కరెంటు బిల్లులకు, నవంబర్, డిసెంబర్లో వచ్చిన కరెంటు బిల్లుల్లో బాదుడు కనిపించడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. రూ. వందల్లో వచ్చే కరెంటు బిల్లులు రూ.వేలకు చేరుకుంటోంది.. అంత మొత్తంలో బిల్లులు కట్టుకోలేక నరకం చూస్తున్నారు. ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కరెంటు బిల్లులంటేనే భయపడిపోతున్నారు. దాదాపు 35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పరిస్థితి మారిపోయింది. 200 యూనిట్లలోపు వాడుకున్నా సరే.. వేలాది రూపాయలు బిల్లులు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారు. దళిత కాలనీల్లో, వారి జీవితాల్లో చీకట్లు నింపుతున్నారు. చాలీ చాలని జీతాలతో, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై చార్జీల పిడుగు పడేలా ప్రభుత్వ చర్యలున్నాయి. తక్షణమే ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలి.

డిమాండ్స్:
1. గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల భారాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి.
2. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలి.
4. వ్యవసాయ పంపుసెట్లకు వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలి

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి
దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళి అర్పించారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ చేపట్టిన ర్యాలీకి ముందు బ్రహ్మం గారి గుడి సమీపంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ దేశం ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని తెలిపారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే ఉపాధి హామీ పథకం రూపుదిద్దుకుందని, శింగనమల నియోజకవర్గం బండ్లపల్లిలో ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం కూడా మన్మోహన్ సింగ్ హయాంలోనే వచ్చిందని గుర్తు చేశారు. ఆయన మరణం దేశానికి తీరనిలోటని

# పెంచిన విద్యుత్ చార్జీలపై ఉరవకొండలో వైసిపి పోరుబాట ర్యాలీ

- ప్రజలపై పెంచిన విద్యుత్ భారాన్ని తగ్గించాలి
- ఇచ్చిన హామీలను అమలుపరచండి ప్రజల మన్ననలు పొందండి
- చెప్పిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం
- ప్రభుత్వ వైపల్యను ఎత్తి చూపే ప్రయత్నం చేస్తే నిర్బంధమా...!
- సర్వ అధికారాలు ఉన్నట్టు విర్రవీగితే ప్రతిఘటిస్తాం మాజీ ఎమ్మెల్యే




కూడేరు, డిసెంబర్ 27 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గంలో పంచాయతీ కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు వైసిపి ప్రజలపై పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని శుక్రవారం రోజున వైసిపి వైసిపి నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీతో విద్యుత్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాడు ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చంద్రబాబు నాయుడు ఇటీవల అధికారాన్ని చేపట్టి న కూటమి ప్రభుత్వం పేదలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపడం సరైనది కాదని విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన కార్యక్రమాన్ని చేపడతా ఉంటే వైసిపి నాయకులను ముందస్తు బైండర్ చేసే ప్రయత్నం నిరసన ర్యాలీని ఆపే ప్రయత్నం ఎందుకు చేస్తా ఉన్నారని ప్రశ్నిస్తా ఉన్నా.. నేడు ప్రజలపై విద్యుత్ చార్జీల పేరిట భారాన్ని మోపితే విద్యుత్ చార్జీలను తగ్గించాలని పెంచిన విద్యుత్ ఛార్జీల బాదుడుపై ప్రజలు తరపున వైసిపి శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీతో వినత పత్రాన్ని అందజేసే ప్రయత్నం చేస్తా ఉంటే ప్రజల పక్షాన పోరాడకూడదనే ప్రయత్నంతో ముందస్తు బైండోవర్ పేరిట వైసీపీ శ్రేణులను ఎందుకు భయాందోళనకు గురి చేస్తా ఉన్నారని అడుగుతున్నాను, ప్రజా పరిపాలనలో అధికార పక్షం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలను వైసిపి ఎత్తి చూపే ప్రయత్నం చేస్తా ఉంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా ఉంటే ఎందుకు ఈ ప్రభుత్వానికి అంత భయమని ప్రశ్నిస్తా ఉన్నా.. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని నిరసనగా ర్యాలీను చేపడుతుంటే మీకెందుకు అంత భయం అని అడుగుతా ఉన్నా మీ కేసులకు, మీ బైండవర్ లకు, భయపడమని ప్రజల కోసం మంచి నిర్ణయాలు దిశగా నిరసన ర్యాలీగా వినత పత్రం ఇవ్వడానికి ప్రయత్నిస్తే ఎవరో ఆదేశాలతో మంచి నిర్ణయాలను అడ్డుకోవాలనే అత్యుత్సాహంతో ఆపాలనే ప్రయత్నిస్తే భవిష్యత్తులో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే వై .విశ్వేశ్వర రెడ్డి హెచ్చరించారు. ప్రజల కోసం మంచి నిర్ణయాలలో భాగంగా చేసే ఉద్యమాలు, ర్యాలీలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఉరవకొండ వైసిపి సమన్వయకర్త అన్నారు. చేతనైతే ప్రజలకు మంచి చేయండి, ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రజలను ఆదుకోండి. అంతేకానీ ప్రజల కోసం చేసే ర్యాలీను అడ్డుకోనే ప్రయత్నం సిగ్గుచేటని ఆయన అన్నారు. 20 సంవత్సరాలు వయస్సు లేనప్పుడు నుండే ఎంతోమంది ని చూశాం. ఇట్లా కేసులు ఇవన్నీటికి కూడా భయపడడం పోలీస్ స్టేషన్లో అన్ని అనుభవించినాము. మా మీద లేని కేసులే లేవు మీరు కేసులు పెడతామంటే భయపడతామా...! నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి నియోజకవర్గ సమన్వయకర్త చరవాణి ద్వారా ప్రశ్నిస్తే ఎత్తే సంస్కారం కూడా లేని మీరు శాంతిభద్రతలు ఎట్లా కాపాడుతారని ప్రశ్నిస్తా ఉన్నా, మా వాళ్ళు మీ వాళ్ళ లాగా లాగా దొంగ వ్యాపారాలో, సారాయి వ్యాపారాలో, ఇంకొకటి చేయడంలే ఇష్టానుసారంగా ఇసుక తోడడంలే, అలాంటిది మా వాళ్లను రెండు రోజులకు ఒకసారి స్టేషన్లకు రమ్మంటారా మీరు ....మీకు ఏ సమస్యలు వచ్చినా ఏ ఇబ్బందులు వచ్చిన మాకు చెప్పండి మేము ఎస్పీ గారికి చెప్తాం, నేను అడుగుతున్నాను మీకు ఫోన్ ఎత్తినటువంటి ఆఫీసరులు.. మీ డీజీపీ ని అడగండి ఇక్కడే పని చేసి పోయారు. నియోజకవర్గంలో కూడేరు కు ఆయన ఉన్నాడు అందరూ రావాలంట పాపం ఇంతకు ముందు ఏం చేసేడంటే ఇస్పుకులాడుతూ (కార్డ్స్) ఆడుతూ ఉంటే జీప్ పెట్టుకొని కాపుల కాసేవాడు. ఇప్పుడు పదోన్నతి పై సిఐ అయ్యాడు. నేనేం చెప్తున్నాను అంటే ఇంతకు ముందు మా గవర్నమెంట్ లో కూడా సిఐ గా పనిచేసిన ఎస్సైగా పని చేసినారు. ఏమైనా మనసులో పెట్టుకుని వ్యవహరించామా..! పోలీస్ అధికారులు మీరు ఎక్కడ పని చేస్తున్నా మీ వైపు చూడలా మళ్లీ ఇప్పుడు ఇక్కడికే కోరి కోరి వేయించుకున్నారు. ఆయనంటే బాగు చేస్తారంటా వైయస్ఆర్ వాళ్ళందరినీ తెలుగుదేశంలో చేర్పిస్తారంటా... ఒక ఆయన అయితే ఇక్కడే సర్పంచ్ గా పోటీ చేస్తారంటా ....ఇంకొక ఆరు నెలలు కూడా లేదు ఆయనకి కానీ మీ అందరికీ నేను ఒకటే చెప్తాఉన్నా.. మేము ఒక అధికారిని అవమానించే వాళ్ళం కాదు. అస్యంగా ప్రవర్తించే వాళ్ళం కాదు. అన్ని మీరు సర్వాధికారాలు ఉన్నట్టు విర్రవీగితే మాత్రం ప్రతిఘటిస్తామని హెచ్చరిక చేస్తాఉన్నా.. ఎస్పీకి ఫోన్ చేస్తే పాపం మరి మెసేజ్ పెడతారు. రిప్లై ఇస్తారు. లేకపోతే మరి మాట్లాడతారు. ఎస్పీ కంటే ఎక్కువ చదువుకున్నారా అని అడుగుతున్నా నేను మిమ్మల్ని కోరుతా ఉన్నా నిన్న జగన్ కి పులివెందులలో జనం ఎట్లా వచ్చారో చూశారు కదా...! ఆరు నెలలు లోపల జగన్ ను జనం కలవరిస్తున్నారు. జగన్ ను మరిపించడం అనేది మీ వాళ్ళ కాదు మిమ్మల్ని పుట్టించిన వాళ్ళు వల్ల కూడా కాదు జగన్ ప్రజలకు

6లో

## జగన్ చేసిన పాపాల వలనే నేటి విద్యుత్ ఛార్జీల భారం



అనంతపురము, డిసెంబర్ 27 (అనంతప్రభ)
అనంతపురం కూటమి యమ్. యల్. ఏ.దగ్గుపాటి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ జగన్ చేతకానితనం, స్వార్థ ప్రయోజనాలతో తీసుకున్న నిర్ణయాల కారణంగానే నేటి విద్యుత్ ఛార్జీల పెంపు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ శుక్రవారం చేపట్టిన విద్యుత్ ఛార్జీలపై పోరుబాట కార్యక్రమం మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014-19 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా చూశారన్నారు. కానీ ఆ తర్వాత జగన్ విద్యుత్ రంగాన్నే దెబ్బతీశారన్నారు. ఆ రోజు ఉన్న పీపీఏలను రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారన్నారు. ఆ రోజు నుంచే రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు మొదలయ్యాయన్నారు. మరోవైపు విరివిగా లభిస్తున్న సోలార్, విండ్ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆ కంపెనీలను వెళ్లగొట్టారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయాన్ని దాచి పెట్టలేరన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం జగన్ దేనని దగ్గుపాటి అన్నారు. నీ హయాంలోనే విద్యుత్ ఛార్జీల పెంపు పై ప్రతిపాదనలు వచ్చాయని.. చేసేదంతా చేసి ఇప్పుడు నిరసనల పేరుతో నాటకాలు ఆడుతున్నారన్నారు. నీ కపట నాటకాల్ని, మీ మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెడుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించండి







యాడికి, డిసెంబర్ 27 (అనంత ప్రభ)
పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని యాడికి వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం యాడికి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద యాడికి ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ మరియు వైసీపీ నాయకులతో కలిసి బొంబాయి రమేష్ నాయుడు రాస్తారోకో, నిరసన ర్యాలీ నిర్వహించి యాడికి మండల ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీల వలన రాష్ట్ర ప్రజల పైన దాదాపు 15 వేల కోట్ల వరకు భారం పడుతుందని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకుండా ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్ద పీట వేసిందని, ప్రజల పక్షాన పోరాటానికి ఎప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, పామిశెట్టి నాగరాజు, వార్డు సభ్యులు పేరం పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి, రామచంద్ర, బాల పెద్దయ్య, శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి కోటా చౌదరి, తదితర మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం



శింగనమల, డిసెంబర్ 27 (అనంత ప్రభ)
సింగనమల మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఘనంగా నివాళులర్పించిన సింగనమల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్మోహన్ సింగ్ మృతుల పట్ల సంతాపన వ్యక్తం చేశారు అలానే వారు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓ బి కెకె అగ్రహారం గంగరాజు మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ,జాన్, నరసింహులు, ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు